సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 20 । ఆగస్టు । 2023



ఫ్రీ బస్ పాసుల పంపిణీ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రెడ్‌కాన్వెంట్ పూర్వవిద్యార్థుల చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా శనివారం సాలిపేట బాలికల పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందజేశారు.



శ్రీవారి పథకాలకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి పథకాలకు హైదరాబాద్‌కు చెందిన వెంపడ సురేష్, శ్రీలత దంపతులు శనివారం రూ.లక్ష విరాళంగా అందజేశారు.

డెల్టాలకు 11,100 క్యూసెక్కులు

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శనివారం 11,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 4,500, మధ్య డెల్టాకు 2,600, పశ్చిమ డెల్టాకు 4 వేల క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులకు చేరింది. అలాగే బ్యారేజీ నుంచి 97,352 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు.

న్యూస్‌రీల్

దోమల నివారణకు పటిష్ట చర్యలు



డాక్టర్ వెంకటేశ్వరరావు, డీఎంఅండ్‌హెచ్‌వో

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. పురపాలక, పంచాయతీల సమన్వయంతో దోమల లార్వా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా వివరాలు వెల్లడించారు. జిల్లాలోని 78 సంక్షేమ వసతిగృహాల్లో ఆల్ఫాసైపర్ మెత్రీన్ (ఏసీఎం) ద్రావణాన్ని పిచికారీ చేశామని, 50 వేల గంబూషియా చేపలను హైరిస్క్ ప్రాంతాల్లో విడిచిపెట్టడానికి ప్రణాళికను రూపొందించామన్నారు. యాంటీ మలేరియా మందులను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో అందుబాటులో ఉంచామన్నారు. 2020 నుంచి తూర్పు గోదావరి జిల్లాలో మలేరియా జ్వరాలు తగ్గుతూ వస్తున్నాయన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా, డెంగీ నిర్ధారణ పరీక్ష కిట్లు, మందులు అందుబాటులో ఉంచామన్నారు.

చిన వెంకన్నకు బంగారు, వెండి వస్తువుల సమర్పణ



ఈఓ త్రినాథరావుకు బంగారు, వెండి వస్తువులను అందజేస్తున్న దాత వేణుగోపాలరావు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్నకు ఒక భక్తుడు శనివారం రూ.84 లక్షలు విలువైన బంగారు, వెండి వస్తువులను సమర్పించారు. విశాఖపట్నానికి చెందిన ఎం.వేణుగోపాలరావు ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1.397 కేజీల బరువైన బంగారు పంచ పాత్రలు, ఉద్ధరణి, 1.510 కేజీల బరువైన వెండి పళ్లెంను ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దాతను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ పండితులు దాత కుటుంబానికి వేద ఆశీర్వచనాన్ని, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

రేపటి నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణాసంస్థ (డైట్)లో సోమవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకూ డిప్లమో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు డీఈఈసెట్–23 రెండో విడత సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. ఈ మేరకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌డీవీ రమణ శనివారం ప్రకటన విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరై అడ్మిషన్ లెటర్ పొందాలని కోరారు. ఈ నెల 30 నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పద్మలత



డాక్టర్ పద్మలత

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నగరానికి చెందిన ప్రముఖ వైద్యురాలు, మాజీ కార్పొరేటర్ డాక్టర్ అనుసూరి పద్మలత నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిపినట్టు ఉత్తర్వుల్లో తెలిపారు.

గోరుముద్దపై అసత్యాల వంటావార్పు



నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

- పేద విద్యార్థుల నోటికి కమ్మగా గోరుముద్ద
- నాణ్యమైన, రుచికరమైన భోజనం అందజేస్తున్న ప్రభుత్వం
- ప్రతి ఆరు నెలలకోసారి మెనూలో మార్పులు
- ఇంటి కంటే రుచిగా ఉందంటూ విద్యార్థుల ప్రశంస
- ఓర్వలేనితనంలో విషం కక్కుతున్న ఈనాడు
- గొంతు దిగడం లేదని తప్పుడు కథనం

సాక్షి, రాజమహేంద్రవరం: ప్రభుత్వ పాఠశాలల్లో పేదింటి బిడ్డలకు అందించే గోరుముద్ద పథకంపై కూడా 'ఈనాడు' అక్కసు వెళ్లగక్కుతోంది. రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందిస్తుంటే ఓర్వలేక 'గొంతుదిగని గోరుముద్దంటూ' తప్పుడు కథనాలు ప్రచురిస్తోంది. విద్యార్థులకు కమ్మగా ఒండిపెట్టేలా ఆరు నెలలకోసారి మెనూలో మార్పులు చేస్తున్నా అవేమీ పట్టనట్లు ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా అసత్య కథనాలు వండి వార్చుతోంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో అధ్వానంగా ఉన్న పథకానికి జగన్ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. వాటిజోలికి పోకుండా రుచి బాగాలేదంటూ విషం కక్కుతోంది.

ఈనాడు ఆరోపణ: కూరల్లో టమాటా, అల్లం వాడకం కరువైంది.

సమాధానం: ఇటీవల టమాటా, మిర్చి, అల్లం ధరలు ఆకాశన్నంటాయి. కిలో టమాటా రూ.200, పచ్చిమిర్చి రూ.200, అల్లం రూ.200 వరకు పలికిన సందర్భాలు ఉన్నాయి. అయినా విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో మధ్యాహ్న భోజనంలో టమాటా, పప్పు, అల్లం వినియోగించారు. పోపు సైతం వంటకు సరిపడా పెట్టారు. ఇదే విషయమై నిడదవోలు మండలం సమిశ్రగూడెం, కోరుకొండ మండలాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను ప్రశ్నిస్తే ఈనాడు ఆరోపణలకు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. ధరలు ఎంత పెరిగినా తమకు కమ్మని భోజనం పెడుతున్నారని వెల్లడించారు.

ఈనాడు ఆరోపణ: మెనూ మార్చారంతే..?

సమాధానం: జిల్లా వ్యాప్తంగా 987 పాఠశాలల్లో 1,30,036 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 1,26,088 మంది మధ్యాహ్న భోజనం లబ్ధి పొందుతున్నారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించేందుకు ప్రతి ఆరో మాసాలకోసారి మెనూలో మార్పులు చేస్తున్నారు. విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని అందులో చేరుస్తున్నారు. విద్యార్థులకు వండి పెట్టేందుకు ఒక్కో ఏజెన్సీలో ఇద్దరు, ముగ్గురు చొప్పున 2 వేల మంది పనిచేస్తున్నారు. బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నారు. ఫలితంగా పిల్లలు ఇంట్లో తింటున్న అనుభూతి కలుగుతోందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





ఈనాడు ఆరోపణ: ఏజెన్సీలకు ఇస్తున్న నిధులు చాలడం లేదు:

సమాధానం: విద్యార్థులకు వండి పెట్టేందుకు ప్రాథమిక పాఠశాల విద్యార్థికి రోజుకు రూ.5.45, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థికి రూ.8.17 పైసలు చొప్పున ప్రభుత్వం వంట నిర్వాహకులకు చెల్లిస్తోంది. ఒక్కొక్కరికి 150 గ్రాముల బియ్యం, గుడ్డు, చిక్కీ, రాగిఫ్లోర్, బెల్లం ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తోంది. ప్రతి వంద మంది విద్యార్థులకు ఇద్దరు వంట మనుషులను కేటాయించింది. విద్యార్థులకు వండి పెట్టినందుకు వారికి ప్రతి నెలా ఒక్కొక్కరికి రూ.3 వేలు అందజేస్తోంది. విద్యార్థుల సంఖ్య వంద దాటితే మరో వంట మనిషి పెట్టుకునే వెసులుబాటు కల్పిస్తోంది.

ఒక్కో విద్యార్థికి రోజుకు కేటాయింపు

పాఠశాల	గతంలో	ప్రస్తుతం
ప్రాథమిక	రూ.4.97	రూ.5.45
ప్రాథమికోన్నత, ఉన్నత	రూ.7.45	రూ.8.17

మధ్యాహ్న భోజనం మెనూ..

వారం	ఆరు నెలల క్రితం మెనూ	ప్రస్తుతం మెనూ
సోమవారం	అన్నం, పప్పుచారు, ఎగ్ కర్రీ, చిక్కీ	గుడ్డుతో పొంగల్, వెజ్ పులావ్, ఎగ్ కర్రీ, చిక్కీ
మంగళవారం	పులిహోరా, దాల్, ఉడకబెట్టిన గుడ్డు	పులిహోరా, దొండకాయ చెట్నీ, ఉడకబెట్టిన గుడ్డు
బుధవారం	వెజిటబుల్ రైస్, ఆలూకుర్మా, ఉడకబెట్టిన గుడ్డు, చిక్కీ	వెజిటబుల్ రైస్, ఆలూ కుర్మా, ఉడకబెట్టిన గుడ్డు, చిక్కీ
గురువారం	కిచిడీ, టమాట చెట్నీ	సాంబార్‌బాత్, ఉడకబెట్టిన గుడ్డు
శుక్రవారం	అన్నం, పప్పు, ఉడకబెట్టిన గుడ్డు, చిక్కీ	అన్నం, పప్పు, ఉడకబెట్టిన గుడ్డు, చిక్కీ
శనివారం	అన్నం, సాంబార్, స్వీట్ పొంగల్	అన్నం, పప్పు, స్వీట్ పొంగల్, వెజ్ రైస్

ధరలు పెరిగినా రుచిగా వండుతున్నాం



రోజూ 456 మంది విద్యార్థులకు **వండుతున్నా. కూరగాయలు, నిత్యావసరాల ధరలు** బాగా పెరి**గాయి. అందుకు** తగ్గట్టుగానే **ప్రభుత్వం నిర్వహణ** నిధులు పెంచడం ఎంతో **సంతోషంగా ఉంది.** ప్రభుత్వం అండతో మరింత **నాణ్యమైన భోజనం** విద్యార్థులకు వండి పెడతాం. **బిల్లులు మంజూరు** కావాల్సి ఉంది.

– ఇప్పర్తి భాను, వంట ఏజెన్సీ నిర్వాహకురాలు, కోరుకొండ స్కూల్

ఇంట్లో అమ్మ వండినట్లు ఉంది



పాఠశాలలో మధ్యాహ్న భోజనం **బాగుంది. అచ్చం ఇంట్లో** అమ్మ వండిన **అనుభూతి కలుగుతోంది.** ప్రతి రోజూ **పాఠశాలలోనే భోజనం** చేస్తున్నా. **ధరలు పెరిగిన సమయం**లో కూడా **టమాటా, పప్పు, మిర్చి** వేసి కూరలు వండి పెట్టారు. **చిక్కీ, గుడ్లు క్రమం తప్ప**కుండా ఇస్తున్నారు.

– పండా రేష్మ, పదో తరగతి, కోరుకొండ హైస్కూల్

రుచికరంగా ఉంటోంది



పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచికరంగా పెడుతున్నారు. క్రమం తప్పకుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి మెనూలో మార్పులు చేస్తున్నారు. కొత్తగా పోషక విలువలున్న ఆహారాన్ని జత చేస్తున్నారు. ప్రతి రోజూ ఒకటే వెరైటీ కాకుండా మారుతుండటంతో బాగా తింటున్నాం.

– ఎం.గౌతమి, పదో తరగతి, సమిశ్రగూడెం హైస్కూల్

సకాలంలో బిల్లుల చెల్లింపులు



మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ పక్కాగా చేపడుతున్నాం. తల్లిదండ్రుల కమిటీలు, గ్రామ, వార్డు సచివాలయాలు, గ్రామ సేవాసంఘాలు, వివిధ స్థాయిల అధికారులకు పర్యవేక్షణ కమిటీ బాధ్యతలు అప్పగించాం. కాంట్రాక్టు ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజు, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు, లేని వాటి సంఖ్యను హెచ్‌ఎంలు ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీలు నడుస్తున్నాయి.

– ఎస్.అబ్రహం, డీఈఓ

పంచాయతీ వార్డు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదార్ల హవా



దుప్పలపూడి ఒకటో వార్డు మెంబర్‌గా ఎన్నికైన వైఎస్సార్ సీపీ మద్దతుదారు శివపద్మినికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి పుష్పలత

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో ఎనిమిది వార్డులకు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పోలింగ్ జరిగింది. రాజానగరం మండలం పల్లకడియంలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా పంచాయతీ అధికారి జె.సత్యనారాయణ, ఆర్‌డీవో చైత్రవర్షిణి తదితరులు పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఆయా కేంద్రాల్లో కౌంటింగ్ నిర్వహించి విజేతలను ప్రకటించారు. ఎన్నికల అధికారుల చేతుల మీదుగా విజేతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జిల్లాలో జరిగిన వార్డు మెంబర్ ఎన్నికలలోనూ వైఎస్సార్ సీపీ మద్దతుదారుల హవా కొనసాగింది. జిల్లాలో 22 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా 13 ఏకగ్రీవమయ్యాయి. ఒక వార్డు మెంబరు నామినేషన్‌ను సాంకేతిక కారణాలతో తిరస్కరించారు. ఏకగ్రీవమైన 13 వార్డుల్లో ఏడు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకోగా, రెండు టీడీపీ, ఒకటి జనసేన మద్దతుదారులు , మూడింటిని స్వతంత్ర్య అభ్యర్థులు దక్కించుకున్నారు. శనివారం జరిగిన ఎనిమిది వార్డుల్లో నాలుగు వైఎస్సార్ సీపీ, మూడు టీడీపీ, ఒకటి జనసేన మద్దతుదారులు గెలుచుకున్నారు.

సెప్టెంబర్‌లో సీ ఫుడ్ ఫెస్టివల్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత,ఎంపీ భరత్‌రామ్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, జ్యోతులు చంటిబాబు, జేసీ తేజ్‌భరత్

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): ప్రజలకు, పారిశ్రామికవేత్తలకు ఫిష్ ఆంధ్రా బ్రాండ్ గురించి అవగాహన కల్పించడానికి సీ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చెప్పారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 5న నిర్వహించే సీ ఫుడ్ ఫెస్టివల్, 2 కె రన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్‌రేట్‌లో శనివారం మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత, ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, జ్యోతుల చంటిబాబు, జేసీ తేజ్ భరత్, భూమి ఆర్గానిక్ ఎండీ మావులూరి రఘురామ్, మత్స్యశాఖ జేడీ కృష్ణారావు తదితరులు ఆవిష్కరించారు. మంత్రి వేణు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఔత్సాహిక మత్స్యకార రైతులు. ఉత్పత్తిదారులు, పెద్ద ఎత్తున ఆర్గానిక్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొంటారన్నారు. సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో రాజమహేంద్రవరంలోని హోటల్ మంజీరాలో జోనల్ స్థాయి సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు.

పారదర్శకంగా పథకాల అమలు

- అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే సీఎం జగన్ లక్ష్యం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వేణు



సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత, ఎంపీ భరత్‌రామ్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, జ్యోతుల చంటిబాబు తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు పారదర్శకం జరుగుతున్నాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో శనివారం రాజానగరం నియోజకవర్గం, అలాగే జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాధవీలత, ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్ భరత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ, విద్య, ప్రాధాన్యత భవనాలు, హౌసింగ్, ఇళ్ల స్థలాలు, ఏపీ టిడ్కో, వ్యవసాయ అనుబంధ రంగాలు, జలవనరులు, వైద్య ఆరోగ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ – జల జీవన్ మిషన్, పౌర సరఫరాలపై సమీక్షించారు.

నివేదికలు అందజేయండి: మంత్రి వేణు

మంత్రి వేణు మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశపట్టామన్నారు. ఏ ఒక్క పథకం పెండింగ్‌లో ఉండకుండా పేదలకు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం జిల్లాలో స్థాయిలో చేపట్టాల్సిన వాటిని వెంటనే మంజూరు చేస్తామని, 15 రోజుల అనంతరం వాటిపై సమీక్షిస్తామన్నారు. ఆనాటికి నివేదికలు అందించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో మంజూరు చేయాల్సి ఉంటే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.

మెరుగైన పనితీరు : కలెక్టర్

అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ప్రజలకు చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ మాధవీలత అన్నారు. జిల్లాలో ప్రాధాన్యత భవనాల నిర్మాణంలో మెరుగైన పనితీరు చూపడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన ప్రతి అంశంపై 15 రోజుల తదుపరి సమీక్ష నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో పనిచేసే డాక్టర్లు కచ్చితంగా ఆయా కేంద్రాలలో నివాసం ఉండాలని ఆదేశించారు.

నిధుల మంజూరుకు కృషి : ఎంపీ భరత్ రామ్

ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాల స్థాయిలో పెండింగ్ పనుల వివరాలను అందిస్తే వాటి పురోగతికి నిధులు మంజూరు చేయడంతో పాటు, పనుల సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విడుదలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. నియోజకవర్గ సమీక్షల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనం ప్రజలకు చేరువ అవుతుందన్నారు.

90 శాతానికి పైగా పనులు : ఎమ్మెల్యే రాజా

రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ప్రాధాన్యతా భవనాలు పూర్తి చేశామన్నారు. అదే క్రమంలో డిజిటల్ లైబ్రరీల భవనాల నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలను గుర్తించామని, పాలనా పరమైన ఆమోదం, నిధుల విడుదలపై చర్యలు తీసుకుంటే, త్వరగా వాటి నిర్మాణాలు చేపడతామన్నారు. పూర్తయిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను వైద్య, ఆరోగ్య శాఖకు అప్పగించాలన్నారు. సంబంధిత హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది, అక్కడే ఉంచి విధులు నిర్వహించాలని కోరారు. ఈ–క్రాప్ నమోదు, ఈకేవైసీ పురోగతిలో ఉన్నాయన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో భాగంగా స్థానికంగా చేపట్టిన పనుల ఆలస్యానికి తావు లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో బల్క్‌మిల్క్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమన్వయ శాఖల ఆధ్వర్యంలో పాల సేకరణ గ్రామ స్థాయి నుంచి చేపట్టే విధంగా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.

ఒకేచోట ఇళ్ల స్థలాలు : ఎమ్మెల్యే చంటిబాబు

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ గోకవరంలో 17 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఒకే చోట ఇచ్చేలా చూడాలని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్‌అండ్‌ఆర్‌లో నిర్వాసితులు గోకవరం పంచాయతీలో విలీనమైన వారికి తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. కలెక్టర్ స్పందిస్తూ ఇళ్ల స్థలాల కోసం గోకవరంలో ఇప్పటికే 17 ఎకరాలు భూ సేకరణ చేశామన్నారు. ఆర్‌అండ్‌ఆర్ నిర్వాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. వైఎస్సార్ జలకళలో భాగంగా జిల్లాకు 20 మోటార్లు వచ్చాయని, వాటిలో గోకవరానికి రెండు మోటార్లు మంజూరు చేశామన్నారు. మిగిలినవి త్వరలో అందిస్తామన్నారు. సమావేశంలో డీఆర్వో జి.నరసింహులు, ఆర్డీఓ ఎ.చైత్రవర్షిణి పాల్గొన్నారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తూర్పు గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94932 06171 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
అనపర్తి	రూ. 595/-	కొవ్వూరు	రూ. 595/-
రాజానగరం	రూ. 690/-	నిడదవోలు	రూ. 630/-
రాజమండ్రి సిటీ	రూ. 720/-	గోపాలపురం	రూ. 680/-
రాజమండ్రి రూరల్	రూ. 720/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

వాడపల్లి వెంకన్నకు రూ.35.10 లక్షల ఆదాయం



ఆలయంలో భక్తజనసందోహం



ఆత్రేయపురం: వాడపల్లి శ్రీ, భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శనివారం రూ.35,10,670 ఆదాయం సమకూరింది. ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ విక్రయం, విరాళాల ద్వారా ఈ ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. స్వామివారిని వివిధ రకాల పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు. సుమారు 35 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఏడు శనివారాల నోము ఆచరిస్తున్న భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

దూసుకువచ్చిన మృత్యువు

- ట్రాలీ ఢీకొని ఇద్దరి దుర్మరణం
- రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం

కిర్లంపూడి: బైక్‌పై వెళ్తున్న ఆ ఇద్దరి పైకి ట్రాలీ రూపంలో మృత్యువు దూసుకువచ్చింది. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరంలో జరిగిన ఈ ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. కిర్లంపూడి ఎస్సై బి.ఉమామహేశ్వరరావు కథనం ప్రకారం.. మండలంలోని సింహాద్రిపురం అడ్డురోడ్డు నర్సరావు కాలనీకి చెందిన గొడుగుల దుర్గామల్లేశ్ (21) అడ్డురోడ్డులో మోటార్ సైకిల్ మెకానిక్ షాప్ నిర్వహిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఇసుకపల్లి బాల వీర వెంకట సత్య దుర్గసాయి అలియాస్ బాలు (15) ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ కలసి శుక్రవారం అర్ధరాత్రి ప్రత్తిపాడు వైపు బైక్‌పై వెళ్తున్నారు. అదే మార్గంలో ఎదురుగా వస్తున్న ట్రాలీ జగపతినగరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వీరి బైక్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలు అక్కడికక్కడే మరణించాడు. ప్రత్తిపాడు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ దుర్గా మల్లేశ్ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, లారీని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై శనివారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.



విలపిస్తున్న మల్లేశ్ భార్య, కుటుంబ సభ్యులు





మృతులు దుర్గా మల్లేశ్, బాలు (పాత చిత్రాలు)

వివాహమైన కొద్ది నెలల్లోనే..

ఈ ప్రమాదంలో మృతుడు దుర్గా మల్లేశ్ 15 నెలల కిందటే ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఏలేశ్వరం మండలం మొక్కారావు కాలనీకి చెందిన కొండేటి సోమరాజు కుమార్తె దేవి, మల్లేశ్ ప్రేమించుకుని, గత ఏడాది మే నెలలో పెళ్లి చేసుకున్నారు. ప్రేమించిన వ్యక్తితో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని దేవి ఎన్నో కలలు కంది. ఆ కలలు నెరవేరకుండానే ట్రాలీ రూపంలో మృత్యువు తన భర్తను బలిగొందని దేవి పెద్ద పెట్టున విలపిస్తోంది. మృతుడు మల్లేశ్‌కు భార్యతో పాటు తల్లిదండ్రులు నాగమణి, చిన్నరామస్వామి, సోదరి ఉన్నారు. అతడి మృతితో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

ప్రయోజకుడిని చేయాలని..

శివమ్మ, వీరబాబు దంపతులకు బాలు లేకలేక పుట్టిన ఒక్కగానొక్క సంతానం. దీంతో అతడిని ఎంతో గారాబంగా పెంచుకుంటున్నారు. తాము పడుతున్న ఇబ్బందులు కొడుకు పడకూడదనే ఉద్దేశంతో వడ్రంగి పనికి వెళ్తూ.. బాలును వారు బాగా చదివించుకుంటున్నారు. పెద్దయ్యాక ప్రయోజకుడై తమకు ఆసరాగా నిలుస్తాడని జీవిస్తున్న తమ ఆశల్ని మృత్యువు చిదిమేసిందంటూ బాలు తల్లిదండ్రులు గుండెలు పగిలేలా విలపిస్తున్నారు.

భారీగా గంజాయి పట్టివేత

- 345.42 కేజీల సరకు స్వాధీనం
- విలువ రూ.10 లక్షలుగా నిర్ధారణ
- ఇద్దరి అరెస్టు.. కంటైనర్ సీజ్

ఆలమూరు: సినీ ఫక్కీలో భారీ స్థాయిలో తరలిస్తున్న గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట డీఎస్పీ కేవీ రమణ ఆదేశాల మేరకు.. జొన్నాడ ఆంజనేయ స్వామి ఆలయం సమీపాన.. 216ఏ జాతీయ రహదారిపై రావులపాలెం సీఐ ఎస్.రజనీకుమార్, ఆలమూరు ఎస్సై పి.శివప్రసాద్ నేతృత్వంలో పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కంటైనర్‌లో 17 బస్తాల్లో నింపి తరలిస్తున్న 345.42 కేజీల గంజాయి పట్టుబడింది. కంటైనర్ వెనుక భాగం ఖాళీగా ఉన్నప్పటికీ.. ఎవ్వరికీ అనుమానం రాని విధంగా డ్రైవర్ క్యాబిన్‌లో రహస్యంగా అమర్చిన బాక్సుల్లో ఈ గంజాయి బస్తాలు నింపి తరలిస్తున్న తీరు పోలీసులను సైతం విస్మయపరచింది. మొత్తం సరకును తహసీల్దార్ ఐపీ శెట్టి సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.10 లక్షలుంటుందని అంచనా వేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ముంబైకి ఈ గంజాయిని తరలిస్తున్నట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. గంజాయి తరలింపులో కీలక పాత్ర పోషించిన సునీల్ అప్పా బోరాడి, ఇస్లాం నయి మొహిద్దిన్ షేక్‌ను అరెస్టు చేశారు. కంటైనర్‌ను కూడా స్వాధీనం చేసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే దురాశతోనే గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్టు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో నిందితులిద్దరూ అంగీకరించారు. రెవెన్యూ శాఖ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేయగా, సీఐ రజనీకుమార్ దర్యాప్తు చేస్తున్నారు.



కంటైనర్‌ను, గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

తుపాకీ పేలి బాలిక మృతి చెందిన కేసులో నలుగురి అరెస్టు

తుని రూరల్: నాటు తుపాకీ పేలి, నాలుగేళ్ల బాలిక మృతి చెందిన కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు రూరల్ సీఐ ఎ.సన్యాసిరావు శనివారం తెలిపారు. ఈ నెల 15వ తేదీన తుని మండలం లోవకొత్తూరులో నాటుతుపాకీ మిస్ ఫైర్ అయ్యి పలివెల ధన్యశ్రీ (4) మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఎ.సన్యాసిరావు, ఎస్సై కె.విజయబాబు, పోలీసులు దర్యాప్తు చేశారు. బాధ్యులైన నలుగురు నిందితులను అరెస్టు చేసి, తుపాకీని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. అరెస్టయిన వారిలో లోవకొత్తూరుకు చెందిన సిద్ధాంతపు దుర్గాప్రసాద్, అనంతారపు సూరిబాబు, అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం నర్సాపురానికి చెందిన యర్రంశెట్టి వలపు, కోటపాడు మండలం కె.సంతపాలెం గ్రామానికి చెందిన బల్లంకి సత్యనారాయణ ఉన్నారు. వారి నుంచి తుపాకీ స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. వీరిని శుక్రవారం సాయంత్రం పాయకరావుపేట శివారులో అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని సీఐ వివరించారు.



స్వాధీనం చేసుకున్న తుపాకీ, నిందితులతో రూరల్ సీఐ, ఎస్సైలు

SABAR DAIRY
Himatnagar, Gujarat
SABARKANTHA DISTRICT CO-OPERATIVE MILK PRODUCERS' UNION LIMITED
Sub Post Boriya, Himatnagar-383 006, Dist-Sabarkantha, Gujarat
Contact details: 8261926077, 8074561508
Email ID: osd.prananda@sabardairy.coop / parth@sabardairy.coop

Transport Contract Tender – Vijaya Vajra Scheme

Sabar Dairy, in collaboration with Andhra Pradesh Government (APDDCF Ltd.) is planning to supply fresh flavoured milk to all the AWC's of Districts Krishna, NTR, Eluru, East Godavari & West Godavari. This is to inform all interested parties for Tender of "Transporation service for supply of fresh flavoured milk (200 ml) pouches" in insulated boxes to all AWC's of the projects mentioned against the mandals in the tender. Interested parties can purchase the tender copy for Rs: 50/- from: Prananda Pvt Ltd #238/2, 3, Morsapudi Village, Nuzvid, Krishna-521 111. The tender would be completed in 2 phases: 1st Technical Evaluation through box tendering (offline) and 2nd Price Bid through reverse auction (online).

Starting date for purchase of tender form	Date: 21-08-2023, Time: 11.00 a.m.
Last date for purchase of tender form	Date: 30-08-2023, Time: 4.00 p.m.
Last date of submission of physical tender copy, Tender fee,EMD&all realted documents	Date: 31-08-2023, Time: 4.00 p.m.
Probable Date of Technical Bid Opening	Date: 01-09-2023, Time: 11.00 a.m.
Probable Date of Reverse Auction	Date: 06-09-2023, Time: 11.00 a.m.

Managing Director, Sabar Dairy

ప్రకటన

నా క్లయింట్, అంజని ఫుడ్స్ లిమిటెడ్ తరఫున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ K.V.V. రాజు గారి కుమారుడు శ్రీ కలిదిండి అదిత్య విస్సం గారు నాకు ఇచ్చిన సంజాయిషిపై తెలియజేయునది ఏమనగా తూర్పు గోదావరి జిల్లా, పల్లంరాజు నగర్, రోడ్డు నెం:3, కాకినాడ కాపురస్తులు అయిన 1) భోగ లక్ష్మీ కాంతం గారి కుమారుడు రమేష్ బాబు మరియు వీరి భార్య శారద గార్లు స్వార్జితంగా ది:12-11-2009వ తేదీన క్రయం పొంది పెద్దాపురం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం:2793/2009 గా రిజిష్టరు దస్తావేజు రీత్యా [illegible] ... ది:12-08-2023 తేదీన నా క్లయింట్ వద్ద నుండి అడ్వాన్సుగా కొంత సొమ్మును తీసుకుని క్రయ అగ్రిమెంటు వ్రాయించి ఇచ్చియున్నారు. [illegible] ... ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా క్రింద చిరునామా దారునకు వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. సదరు 15 రోజుల తరువాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోనికి తీసుకోబడవు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్.డి.లో చేరిన R.B. కొత్తూరు గ్రామ పంచాయతీకి చెందిన రాయభూపాలపట్నం, గ్రామం [illegible] ... ఆ.స.నెం: 400/1 ... యా.2-22 ... 0.896 హెక్టారు భూమికి హద్దులు: [illegible] ... గల దారి మార్గము యా.0-10 ట్లు భూమి.

యీ హద్దుల మధ్య యా. 2-22 ట్లు భూమి అందులో గల యావత్తు కట్టడములతో (భోగ [illegible]) సహా మరియు సర్వ హక్కులతో సహా.

సం/- అల్లూరి వెంకటేశ్వర రాజు,
అడ్వకేట్, ఫ్లాట్ నెం.ఎస్-1, సుభద్ర రెసిడెన్సీ, శ్రీరాంపురం, భీమవరం-2 సెల్ నెం. 98482 11102

ముగిసిన శ్రీప్రకాష్ వ్యవస్థాపక వేడుకలు

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల 47వ వ్యవస్థాపక వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీప్రకాష్ తుని, పాయకరావుపేట, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం శాఖల విద్యార్థులకు ఏర్పాటు చేసిన 'గాతా రహే మేరా దిల్' పాటల పోటీలకు హంగేరీ దేశానికి చెందిన ప్రముఖ పఖ్వాజ్ విద్వాంసులు బలాజ్స్ విరాగ్, టీఈ రాణి న్యాయ నిర్ణేతలుగా హాజరయ్యారు. విరాగ్ మాట్లాడుతూ, ప్రపంచంలో భారతీయ సంగీతం వైవిధ్యమైనదని అన్నారు. పాతశైలి పఖ్వాజ్ సంగీతంపై భావితరాలకు మక్కువ కలిగేలా ప్రదర్శనలు ఇస్తున్నానని చెప్పారు. భారతీయ శాస్త్రీయ సంగీతంలో దశాబ్దానికి పైగా శిక్షణ పొందిన తాను ఇప్పటికీ ప్రదర్శనల కంటే తన స్వీయ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. సంగీతాభిరుచి కలిగిన విద్యార్థులు నిత్య సాధనతోనే ఉత్తమ ఫలితాలు అందుకోగలరని చెప్పారు. విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీ నరసింహారావు మాట్లాడుతూ, తమ విద్యాసంస్థలు గత 47 సంవత్సరాలుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శ్రీప్రకాష్ డిగ్రీ ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రోటరాక్ట్ క్లబ్ విద్యార్థులు 120 యూనిట్ల రక్తం సేకరించి, కాకినాడ రోటరీ బ్లడ్‌బ్యాంకు, తుని మదర్ బ్లడ్‌బ్యాంకులకు అందజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా గురువు వబ్బలరెడ్డి దుర్గాప్రసాద్‌ను శ్రీప్రకాష్ అధినేత నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్ సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి, కన్వీనర్ సీతారాణి, ఏపీపీఎస్సీ సభ్యుడు సోనీవుడ్ తదితరులు పాల్గొన్నారు.



యోగా గురువు దుర్గా ప్రసాద్‌ను సత్కరిస్తున్న శ్రీప్రకాష్ అధినేత నరసింహారావు, కార్యదర్శి విజయ్‌ప్రకాష్

డ్రైవింగ్, ఆర్‌సీ కార్డులకు చెల్లు

- ఏపీ ఆర్‌టీఏ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసిన పత్రం చాలు
- అమల్లోకి నూతన నిబంధన
- ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న 35 వేల కార్డుల జారీకి ఏర్పాట్లు



డ్రైవింగ్ లైసెన్స్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ కార్డు) పొరపాటున ఇంటి వద్ద మరచిపోయి, సొంత కారు లేదా బైక్‌తో రోడ్డు మీదకు వస్తే.. పోలీసులు, రవాణా అధికారులు ఫైన్ వేయడం.. తరువాత వాటిని చూపిస్తే ఫైన్ మాఫీ చేయడం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం అటువంటి కష్టాలకు చెక్ పడింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అన్నింటా డిజిటలైజేషన్ అమలు చేస్తున్న నేపథ్యంలో రవాణా శాఖ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. డ్రైవింగ్, ఆర్‌సీ కార్డుల స్థానంలో సంబంధిత యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న పత్రం చూపిస్తే సరిపోతుంది. రవాణా శాఖకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వాహన్ పరివార్ సేవలన్నీ ఇప్పటికే ఆన్‌లైన్ అయ్యాయి. దీంతో చాలా రాష్ట్రాలో కార్డులు తొలగించి డిజిటల్ పత్రాలు తీసుకువచ్చారు. దీని అమలును ఈ నెల 8 నుంచి మన రాష్ట్రంలో కూడా ఆరంభించారు. లైసెన్స్, ఆర్‌సీ జారీకి కార్డుకు రూ.200, పోస్టల్ చార్జీలుగా రూ.25 తీసుకుని పోస్టల్ ద్వారా నేరుగా ఇంటికే పంపించే వారు. కార్డులు ప్రింట్ కాకపోవడం, పోస్టల్ ఆలస్యం వంటి కారణాలతో రెండు మూడు నెలలైనా కార్డు చేతికి రాని పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 35 వేల ఆర్‌సీ, డ్రైవింగ్ కార్డులకు ఫీజు వసూలు చేశారు. దీంతో వాటి వరకూ ప్రింట్ చేసి, వాహన చోదకులకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు.

రవాణా శాఖ వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్//ఏపీఆర్‌టీఏసీ సిటిజన్.ఈప్రగతి.ఓఆర్‌టీ నుంచి ఫారం 6 లేదా 23 డౌన్‌లోడ్ చేసుకుని ధ్రువపత్రం తీసుకోవాలి. లేదా ఏపీఆర్‌టీఏ సిటిజన్ ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాహనాలు తనిఖీ చేసేటప్పుడు పోలీస్ లేదా రవాణా అధికారులకు డౌన్‌లోడ్ చేసిన పత్రాలు చూపిస్తే సరిపోతుంది. వీటిని అనుమతించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

ఇకపై కార్డుల పంపిణీ ఉండదు



రవాణా శాఖ జారీ చేసే ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సులకు సంబంధించి ఇకపై కార్డులు పంపిణీ ఉండదు. ఇప్పటి వరకూ ఉన్న కార్డులు ప్రింట్ చేసి, త్వరలో వాహనదారులకు అందజేస్తాం. డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు రవాణా శాఖ యాప్ నుంచి పత్రం డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుంది.

– ఎ.మోహన్, జిల్లా రవాణా అధికారి, కాకినాడ

ఇంటి తలుపులు పగులగొట్టి చోరీ

పి.గన్నవరం: మండలంలోని బెల్లంపూడిలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు ఒక ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేశారు. ఎస్సై హరికోటి శాస్త్రి కథనం ప్రకారం.. బెల్లంపూడికి చెందిన బండి పద్మావతి మూడు రోజుల క్రితం ఇంటికి తాళాలు వేసి, అనారోగ్యంతో ఉన్న తల్లిని చూసేందుకు కాకినాడ వెళ్లింది. ఆమె భర్త లక్ష్మణ్ కోదాడలో సివిల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరు కుమార్తెలు విజయవాడలో చదువుతున్నారు. శనివారం ఉదయం ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడం గమనించిన స్థానికులు పద్మావతికి సమాచారం అందించారు. దీంతో ఆమె వెంటనే ఇంటికి చేరుకుని, చోరీ జరిగినట్టు నిర్ధారించుకున్నారు. బీరువాలోని 20 కాసుల బంగారు నగలు, రూ.50 వేల నగదును దొంగలు చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన ఇంటిని ఎస్సైతో పాటు సీఐ ప్రశాంతకుమార్ పరిశీలించారు. క్లూస్ టీమ్ సభ్యులు వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హరికోటి శాస్త్రి తెలిపారు.



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న సీఐ ప్రశాంతకుమార్, ఎస్సై హరికోటి శాస్త్రి

చలపతిరావుకు ఏరువాక ఫౌండేషన్ అవార్డు

అంబాజీపేట: వ్యవసాయ, అనుబంధ రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన శాస్త్రవేత్తలకు ఏరువాక ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డును అంబాజీపేటలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావుకు లభించింది. విజయవాడలోని కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏరువాక ఫౌండేషన్ అవార్డుల ప్రదానోత్సవం శనివారం జరిగింది. ఇందులో పాల్గొన్న కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు జీవీ సుబ్బారెడ్డి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఫుడ్ ప్రాసెసింగ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ అండ్ కో ఆపరేషన్ చిరంజీవి చౌదరి చేతుల మీదుగా చలపతిరావు ఈ అవార్డు అందుకున్నారు. కొబ్బరి, కోకో పంటల్లో జీవ నియంత్రణ పద్ధతులను రైతులకు చేరవేయడంతో పాటు అవగాహన కల్పించి, వినియోగంలోకి తీసుకువచ్చినందుకు గాను ఏరువాక ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డు లభించినట్లు చలపతిరావు తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం రీసెర్చ్ డైరెక్టర్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, జీడీసీసీబీనున్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారన్నారు. పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది చలపతిరావుకు అభినందనలు తెలిపారు.



ఏరువాక ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకుంటున్న చలపతిరావు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ దూరవిద్య పదవతరగతి, ఇంటర్, డిగ్రీ అడ్మిషన్లు జరుగుచున్నవి. 100% ఉత్తీర్ణత సంప్రదించండి. ✆ : 83415 38156 డీ మార్ట్ ఏరియా కాకినాడ. [R-1917]

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874 [R-63]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLISc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2075]

Real Estate

■ RJY పరిసర ప్రాంతాలలో ఇల్లు, స్థలాలు మరియు ఫ్లాట్స్ మీ బడ్జెట్‌లో 80% Loan సదుపాయంతో కలవు. వెంటనే సంప్ర : 83418 54747, 96663 79497 [V-6637]

FOR SALE

■ డో.నెం.26-1-36/1, కంబాలచెరువు సెంటర్ జక్కంపూడి బొమ్మ ఎదురుగా గల బిల్డింగ్ క్రింద భాగము గల షాపు అమ్మబడును. మన్యం శ్రీనివాసరావు. ✆ : 98486 65261, 91009 44355 [R-6091]

FLAT FOR SALE

■ Ready to occupy 3 BHK Flats (East / West) Facing Chaitanya Nagar Near SBI, Hukumpeta, Rajahmundry. Ph : 98660 14747, 91003 35499 [V-2071]

■ సామర్లకోట : పెద్దాపురం రోడ్డు మెహర్ కాంప్లెక్స్ వెనుక 2 BHK, ప్లిన్త్ ఏరియా 850 చ॥అ॥ నార్త్ ఫేసింగ్, "రాయల్ రివేరా అపార్ట్‌మెంట్" నందు ఫ్లాట్ నెం.S5 అమ్మకమునకు కలదు. ఫోన్: 93951 54735 [V-2099]

■ కాకినాడ, గాంధీనగర్ మాధవరావు వీధిలో (పాత పోస్టాఫీసు వీధి) A.M.స్వామి ప్యారడైజ్ ఫామ్స్ అపార్ట్‌మెంట్‌నందు 3 BHK 1800 Sft. & 1856 Sft ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ (ఫ్లోర్‌కు 2 మాత్రమే) కార్ పార్కింగ్‌తో అమ్మకము. Ready to Occupy. ✆ : 94401 77259 [R-125]

HOUSE FOR SALE

■ రాజమండ్రి కొండగుంటూరు మెయిన్‌రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లే అవుట్, వెస్ట్ ఫేసింగ్ - 165 Sq. Yds. (2BHK) హౌస్ అమ్మకమునకు కలదు. ✆ : 81860 10434, 63004 52848 [R-6035]

LAND FOR SALE

■ వడిశలేరు గ్రామం నందు రాజమండ్రి - పెద్దాపురం ADB రోడ్డు చేర్చి ముకుందవరం వెళ్ళే రోడ్డు ఆనుకుని ఉన్న లే-అవుట్ ప్రక్కన 2.63 ఎకరాల ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 95504 97737 [R-6093]

SITE FOR SALE

■ కాకినాడ సర్పవరం సుభానికేతన్ స్కూల్ FCI కాలనీ నందు సౌత్/వెస్ట్ కార్నర్ 334 (57x63) చ॥గ॥లు మరియు సౌత్ ఫేసింగ్ 266 (40x59) చ॥గ॥లు రెండు స్థలాలు మొత్తం 600 చ॥గ॥లు పక్క పక్కనే అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ : 94411 43260 S[R-1912]

PLOT FOR SALE

■ కాకినాడ మాధవపట్నంలో న్యూ సచివాలయం రోడ్డులో నార్త్ వెస్ట్ కార్నర్ ప్లాట్ 535 గజాలు అమ్మకానికి కలదు. సంప్ర॥ ✆ : 62811 15828 [R-1915]

TO-LET

■ రాజమండ్రి, దానవాయిపేట గానుగ వీధిలో శ్రీ సిటీస్కాన్ ప్రక్కన బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ సెల్లార్ కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. (1800+1800) రెండు కలిపి (3600Sft.) విడివిడిగా కూడా ఇవ్వబడును. Cont- ✆ : 98665 09116 [R-6056]

■ రాజమండ్రి-తిలక్ రోడ్, శ్రీరాంపురం, దివాన్ చెరువులలో హౌస్‌లు అద్దెకు కలవు. వివరములకు సంప్రదించండి. ✆ : 98852 77749, 95507 53419 [R-126]

■ జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా హైవేకి దగ్గరలో తూర్పు ఫేసింగ్‌తో 1100 గజాల ఖాళీ స్థలం అద్దెకు కలదు. సంప్ర॥9440911309. [C-785926]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-6090]

BUSINESS OFFER

■ మా గ్రూప్ ఆక్వారంగం మరియు ట్రావెల్స్ బిజినెస్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న బిజినెస్ కొరకు డీలర్స్ కావలెను. బిజినెస్ కావలసిన అన్ని సౌకర్యాలు మేము కల్పిస్తాం. Cont: ✆ : 93923 05423 [R-1171001]

■ స్త్రీ/పురుషులు, చిన్న పెట్టుబడితో ప్రతినెల 25000/- ఫిక్స్‌డ్ వేతనంతో పాటు మీకు సరిపడ ఆదాయం పొందండి. ఫోన్ : 7386425653, 7416087357 [H-189383]

GOLD FINANCE

■ మీ బంగారం బ్యాంకులో గాని ఏ ఇతర సంస్థలలో గాని తాకట్టులో వున్న మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును 100% స్పాట్ క్యాష్ ✆ 8897552200 [T-142]

ASTROLOGY

■ తాడేపల్లిగూడెంలో మీ యొక్క బొటన వేలిముద్ర ఆధారంతో మీ భవిష్యత్ చెప్పబడును. నాడీ ASTROLOGER 96527 30044, 99498 24515 [P-14]

Wanted

■ రాజమండ్రి - ILTD Junction రైతు బజార్ ఎదురుగా ఉన్న Santhoshi Milk Dairy యొక్క maintainance & Sale చేయుటకు యువకులు కావలెను. వయస్సు 18-30 సం॥ Qly.: Inter. Cont : ✆ : 92465 50443 [R-1171857]

■ Wanted Computer Operator (F) (MS Office) with speed typing in English at Amalapuram area, (local & Non Local) 18,000/- per month Contact 95503 42233 [R-1171997]

■ *** RJYలో ఆఫీసుకు 45-50 సం॥ల వయస్సు, చదవటం, వ్రాయటం వచ్చిన బాదరబంది లేని ఒంటరి హిందూ స్త్రీకి జీ॥ 8 వేలు + భోజనవసతి + భవిష్యత్తుకు భరోసా ✆ : 94912 91376 [R-66]

■ కాకినాడ రామారావుపేట మూడు లైట్ల జంక్షన్ దగ్గర ఇంట్లో ఉండి ఇంటిపని వంట పని చేయుటకు బాదరబందిలేని 50 సం॥రాల లోపు స్త్రీ అభ్యర్థి కావలెను. జీతం: 5000/-. ✆: 9390807320, 0884-2362015 [R-1910]

■ శ్రీ వెంకటేశ్వర I.T.I కోరింగ - తాళ్ళరేవులో Instructor గా చేయుటకు B.Tech., Diploma, Mech. EEE అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను. 99492 15447 [R-1916]

■ ప్రముఖ సంస్థలోకి 35 సం॥పై బడి మేనేజర్స్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణీలు, పార్ట్ టైంగా అదనపు ఆదాయం సంపాదించే ధ్యేయం ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు. ✆ : 73375 85853 [R-4653]

■ రాజమండ్రి, మొగల్ బిర్యాని ప్యాలెస్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల వెయిటర్స్, స్టీవార్ట్స్, క్లీనింగ్ స్టాఫ్ (F) వాచ్‌మెన్, 9 వేలు పైన జీతం + వసతి + భోజనం, అ: 10th ఆపైన ✆ : 94901 86188 [R-4657]

■ ఇంట్లోనే వుంటూ ఇంటిపని చేస్తూ ఒక మనిషిని చూసుకోవడానికి ఏ బాధర బందీ లేని ఒక ఆడ పనిమనిషి కావలెను. ఫోన్ : 70139 19459 [V-2092]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd ఫోన్ : 9866568882, 9963489661. [HA-537]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888. [HA-529]

■ కమ్మలైజ్డ్ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంటచేయువారు RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్ + భోజనం, Hyd. ఫోన్ : 7995385999 [HA-530]

■ స్పా థెరపిస్ట్ (F) కావలెను. ఫ్రీ ట్రైనింగ్‌తో పాటు ఆకర్షణీయమైన జీతం+వసతి+ఇన్సెంటివ్స్ పొందండి. వయస్సు: 30 సం॥ లోపు. ప్లేస్: హైదరాబాద్. వివరాలకు 84649 77776 [B-735]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221522]

■ ప్రముఖ ఫర్నిచర్ సంస్థలో పనిచేయుటకు రెండు సంవత్సరాలు tally లో అనుభవం గల (M/F) అకౌంటెంట్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం, ఇవ్వబడును. సంప్ర: 99886 36669 [P-1186151]

■ శ్రీసాయిరాం హోమ్‌కేర్ Hydలో శ్రీమంతుల ఇండ్లలో ఇంటిపని వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసు కొనుటకు స్త్రీ/పు.కావలెను. జీతం: 18000/- ఏజెంట్ కమీషన్ 7K. 9666001826, 9666001827 [H-189382]

■ అమలాపురంలో మెగా ఉద్యోగమేళా:అమలాపురం రిలయన్స్ నిప్పాన్ లైఫ్‌లో మేనేజర్స్ మరియు డిస్ట్రిబ్యూటర్స్ కొరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. 10 వ తరగతి నుండి డిగ్రీ వరకు చేసిన అభ్యర్థులు (M/F, ఫ్రెషర్స్ కూడా) సంప్రదించగలరు. మార్కెటింగ్ అనుభవం ఉన్నవారు. మేనేజర్ అర్హత సాధిస్తారు. వయస్సు : 24సం॥-45 సం॥ మేనేజర్స్‌కు ఫిక్స్‌డ్ శాలరీ కలదు.✆ : 98499 26138 [R-1172000]

■ Now Hiring Sales Staff, SRI Mahalaxmi Jewellers & Pearls, Jubilee Hills, Hyderabad. Join our Prestigious group for growth. Male Candidates only. Execullent pay. Ph: 9000703311, 9100112221, 9441436385. [HA-11739]

■ మా సంస్థయందు 8(MW) టర్బైన్ నందు పనిచేయుటకు 5 సంవత్సరాలు పైబడిన అనుభవం కలిగిన ఆపరేటర్లు కావలెను. అనుభవాన్ని బట్టి తగిన జీతం. నవ భారత్ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం. సంప్రదించండి: 83329 95489 Mailid:hr@nbl.in,hr1@nbl.in [P-23]

■ Wanted Branch Manager - 01 for Kakinada, Letters Correspondent - 01 Person, Field Officer - 02 Perosons for Kakinada and Rajahmundry Area. Security Officer (Ex-Service Man) - Jaggampeta Area, Must have a Security Experience. Cell: 7674925999, 9848127458. [WB-22277]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట : సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010